భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆: 040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

తేది: 29.06.2017

# పత్రికా ప్రకటన

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దీనికి రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా॥ కె. లక్ష్మన్ అన్నారు.

ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వివిధ రాష్ట్ర మోర్చా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అన్ని మోర్చాలు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో యువకులు ఉద్యోగాలకై ఎదురు చూస్తున్నారని, 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామనిచెప్పి, నిరాశకు గురిచేశారని, రైతులు ఈ ప్రభుత్వ అసంబద్ధ విధానాల వల్ల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, మహిళలు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకోసం ఎదురు చూస్తున్నారని, దళితులు మూడెకరాల భూమి కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చకపోవడం వల్ల గిరిజనులు నిరాశతో ఉన్నారని, యువ మోర్చా, కిసాన్ మోర్చా, మహిళా మోర్చా, ఎస్సీ మోర్చా, ఎస్టీ మోర్చా, ఓబిసి మోర్చా, మైనారిటీ మోర్చాలు ప్రజా ఉద్యమాలు చేపట్టాని డా॥ లక్ష్మన్ పిలుపునిచ్చారు.

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రేపు 30.06.2017న వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం వద్దధర్నా నిర్వహిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా కిసాన్ మోర్చా పెద్ద ఎత్తున ఉద్యమించాలని డా॥ కె. లక్ష్మన్ కోరారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందరికీ చేరేటట్లు చూడాలని, సామాజిక కార్యక్రమాలు కొనసాగించడానికి పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ శతజయంతి ఉత్సవాల సందర్భంగా యువకులకు, విద్యార్థుల కొరకు క్రీడా పోటీలు, ఉచిత వైద్య సేవలు నిర్వహించాలని కోరారు.

**కార్యాలయ కార్యదర్శి**